క్లుప్తంగా

మహిళాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రాజాం సిటీ: మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపీపీ లావేటి సులోచన అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నక్క వర్షిణి, యాలాల సునీత, ఐసీడీఎస్ పీఓ కనకదుర్గ, ఈఓపీఆర్డీ వి.శ్రీనివాసరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సామంతుల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం


వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేస్తున్న కమిషనర్

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధి గాయత్రికాలనీకి చెందిన తాలాపు లక్ష్మి గత నెల 29న మృతిచెందింది. మృతురాలు వైఎస్సార్ బీమాకు అర్హురాలు కావడంతో తక్షణ సాయంగా రూ.10 వేలును మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు బుధవారం ఆమె కుమార్తె కాత్యాయణికి అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ ఎస్వీ రత్నం, వైఎస్సార్‌సీపీ నాయకులు కలమటి శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా సంగిడీ పోటీలు


సంగిడీ ఎత్తుతున్న క్రీడాకారుడు

రేగిడి: మండలంలోని సంకిలి గ్రామంలో బుధవారం జిల్లా స్థాయి సంగిడీ పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వారాడ పట్టాభినాయుడు స్మారకార్థం వారి కుమారుడు వారాడ శ్రీనివాసరావు ఈ పోటీలను ఏర్పాటుచేశారు. శ్రీకాకుళం జిల్లాలోని చింతువానిపేట, రాపాక, వప్పంగి, శ్రీకాకుళం తదితర గ్రామాల నుంచి పోటీ దారులు పాల్గొన్నారు. 180 కేజీల విభాగంలో చింతువానిపేటకు చెందిన ఆవాల వసంతరావు మొదటి బహుమతి, వప్పంగికి చెందిన గేదెల సత్యనారాయణ ద్వితీయ బహుమతి సాధించారు. 160 కేజీల విభాగంలో గేదెల సత్యనారాయణ మొదటి బహుమతి, రాపాక రిజాక్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతి అందజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


చింతాడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ

బొబ్బిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో వసతులను ఏఎస్పీ అస్మా ఫారహీన్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. మండలంలోని చింతాడలో ఆమె పర్యటించి పోలింగ్ కేంద్రంలోని సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యుత్ లైట్లు, తాగునీరు, మరుగుదొడ్లను పరిశీలించారు. ర్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఏఎస్పీ వెంట సీఐ ఎం.నాగేశ్వరరావు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో పల్లెల్లో ప్రశాంతత

రామభద్రపురం: ఆధ్యాత్మికతతోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంతత నెలకుంటుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొత్తరేగలో గ్రామంలో నిర్మించిన శివాలయం ప్రతిష్ఠోత్సవంలో బుధవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మరడ రామినాయుడు, అప్పలనాయుడు, గొర్లి శ్రీనివాసరావు, పెద్దింటి పైడిపునాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కిర్ల చంద్రశేఖర్, జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, మండల యూత్ అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏక్‌నాథ్ తదితరులు ఉన్నారు.

ఉపాధి సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక

మెంటాడ: మండల కేంద్రంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం పీడీ ఉమామహేశ్వరి అధ్యక్షతన సామాజిక తనిఖీలపై బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో 31 పంచాయతీల ఆడిట్ చేసిన రిపోర్టును అధికారులు చదివి వినిపించారు. పలు చోట్ల చిన్నచిన్న తప్పులు జరిగినట్లు గుర్తించినట్లు చెప్పారు. పనితీరు మార్చుకోవాలని ఆయా పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. గతంలో పనిచేసిన టెక్నికల్ అసిస్టెంట్ అరిసెట్టి శ్రీనివాసరావు కొన్ని రికార్డులను ఆఫీసులో అందించలేదని, అతనిపై చర్యలకు నోటీసు జారీ చేయాలని పీడీ ఆదేశించారు. ఎంపీడీఓ లక్ష్మీబాయ్, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, కనిమెరక త్రినాథ, ఏపీఓ చిన్న అప్పయ్య, ఆడిట్ అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో కొండగూడెం


గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలు


విలేజ్‌హెల్త్ క్లినిక్

ఇది కదా.. అభివృద్ధి

సంతకవిటి: మండలంలోని కొండగూడెం గ్రామం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోంది. గత టీడీపీ ప్రభుత్వంలో ఎంతో నిర్లక్ష్యానికి గురైన ఈ గ్రామం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి బాట పట్టింది. గ్రామ సచివాలయం పరిధిలోని కృష్ణంవలస, శ్రీహరి నాయుడుపేట, మాధవరాయపురం గ్రామాలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో కనీస వసతులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. ప్రభుత్వ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సులు తప్పనిసరి. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. అర్హులైన టీడీపీ కార్యకర్తలకు కూడా పథకాలు, పింఛన్లు అందుతున్నాయి. అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు, కాలువలు, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారు.


గ్రామ సచివాలయం, ఆర్బీకే


నాడు-నేడు కింద పాఠశాలలో ఏర్పాటు చేసిన వసతులు


ఆహ్లాదకరంగా పాఠశాల

తాగునీటి సమస్య తీరింది



గ్రామంలో తాగునీటి సమస్య ఉండేది. వేసవిలో సమస్య మరింత జఠిలమయ్యేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేస్తున్నారు. దీంతో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది.
– తాడి అసిరమ్మ, కొండగూడెం

ఈ ప్రభుత్వంలోనే అభివృద్ధి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో దాదాపు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామ సచివాలయం, ఆర్బీకే భవనాలు నిర్మించారు. సీసీరోడ్లు, కాలువలు, కుళాయిలు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు. ఊరు ఎంతో అభివృద్ధి చెందింది. మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నాం.
– కెంబూరు వెంకటప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు

ప్రజారోగ్యానికి పెద్దపీట

- ఎమ్మెల్యే శంబంగి


ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని రంగరాయపురంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రెండు ఫేజ్‌లలో నిర్వహించి లక్షలాది మందికి ఆరోగ్య సేవలందించడం జరిగిందన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌ఛార్జి తమ్మిరెడ్డి దామోదరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఉత్తరావిల్లి అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ గేదెల సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న డాక్టర్ తలే రాజేష్

రాజాం: మండలంలో ఒమ్మి పంచాయతీ ఏగిరెడ్డిపేట గ్రామానికి చెందిన కెంగువ మానస అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు పలు ఆస్పత్రుల్లో చికిత్స అందించారు. వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సీఎం సహాయ నిధి నుంచి సాయం అందించాలని స్థానిక నాయకులు వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వ పెద్దలతో దీనిపై మాట్లాడారు. ప్రభుత్వం రూ.2 లక్షలు మంజూరు చేయడంతో ఆ మొత్తాన్ని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద బుధవారం బాధితురాలి భర్త గణపతికి అందజేశారు. ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, యూత్ అధ్యక్షుడు గెడ్డాపు అప్పలనాయుడు, పీఏసీఎస్ డైరెక్టర్ ముదిలి జనార్దనరావు, వంగా శ్రీను తదతరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న ఆర్డీఓ సాయిశ్రీ

మెంటాడ: గజపతినగరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం దిశ యాప్‌ను, దిశ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. గ్రామస్థాయిల మహిళా పోలీసులను నియమించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీబాయ్, వైస్ ఎంపీపీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బొబ్బిలి: మహిళలు అన్ని రంగాల్లో జయకేతనం ఎగురవేస్తున్నారని ఆర్డీఓ ఎ.సాయిశ్రీ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ మహిళలను చైతన్య పరిచేలా ప్రసంగం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి, ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతికుమారి, ఎంపీడీఓ పి.రవికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

- బాడంగి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలకు సముచిత స్థానం కల్పించి గౌరవించిందని ఎంపీపీ భోగి గౌరి అన్నారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పీఓ కె.రాజ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వంలో అన్ని పథకాలు మహిళల పేరుతో అమలు చేయడంతో పాటు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించిందన్నారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో దీక్ష మహిళా సీఈఓ ఎల్.శాంతి, వెలుగు ఏపీఎం భాగ్యలక్ష్మి, ఉపాధి ఏపీఓ విజయలక్ష్మి, ఎంఈఓ-2 రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తోడ్పాటు

రేగిడి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని ఈఐడీ చక్కెర కర్మాగారం ఏవీపీ పట్టాభిరామిరెడ్డి అన్నారు. మండలంలోని సంకిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు బుధవారం పరీక్షలు రాసేందుకు అవసరమైన సామగ్రిని అందజేశారు. ఇప్పటికే పరిశ్రమ ఆధ్వర్యంలో దేవుదల ఉన్నత పాఠశాల, కేజీబీవీలో పరీక్షల సామగ్రిని అందజేసినట్లు చెప్పారు. సంకిలి గ్రామాభివృద్ధికి ఈఐడీ ప్యారీ చక్కెర కర్మాగారం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని వెల్లడించారు. కార్యక్రమంలో డీజీఎం రాజేంద్ర, హెచ్‌ఆర్‌డీ మురళీకృష్ణ, సర్పంచ్ బుడుమూరు పట్టాభి, ఎంపీటీసీ మజ్జి శ్రీనివాసరావు, హెచ్ఎం ఎం.రామినాయుడు పాల్గొన్నారు.

పరామర్శ


కొండంపేటలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న తలే రాజేష్, తదితరులు

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధి చాకలివీధితో పాటు కొండంపేట గ్రామంలో పలు కుటుంబాలను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ బుధవారం పరామర్శించారు. అనారోగ్యం కారణంగా చాకలివీధికి చెందిన విష్ణుపాత్రుని శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కొండంపేటలో శివాలయం ధర్మకర్త సలాది వెంకటరావు కుమారుడు అర్జున్‌రావు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల బొబ్బిలి జంక్షన్‌లో చెట్టుకూలి మృతిచెందిన ముద్దన శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, ముద్దన సత్యారావు, సలాది తులసీరావు, టి.తిరుమల, వి.శంకర్, కె.సతీష్, చిన్న ఉన్నారు.

మద్యం బెల్ట్‌షాపుపై దాడి

రేగిడి: మండలంలోని నాయిరాలవలస గ్రామంలో నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ దుకాణంపై ఎస్ఈబీ సిబ్బంది బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో 52 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ బి.శ్రీధర్, సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మద్యం బెల్ట్ షాపులు నిర్వహించేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సంక్షిప్తంగా..

ఆశీల వేలం మళ్లీ వాయిదా

రాజాం సిటీ: పట్టణంలోని మార్కెట్‌లో ఆశీల వసూళ్లకు సంబంధించి వేలం మళ్లీ వాయిదా పడింది. మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వేలంలో పాటదారులెవరూ పాల్గొనలేదు. దీంతో వేలం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు. కొందరు పాటదారులు సిండికేటుగా మారి పాటను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఎంవీ నాగరాజు, ఆర్ఐ చక్రవర్తి పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

వంగర: మహిళలు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు టైలరింగ్ ఉపయోగపడుతుందని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాదెం వెంకటరమణ, ప్రభుదాస్ అన్నారు. కొప్పరవలసలో స్పందన స్వచ్ఛంద సేవాసంస్థ, హోలీక్రాస్ స్వచ్ఛంద సేవాసంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మహిళలకు శానిటరీ ప్యాడ్‌ల తయారీలో రెండు నెలల పాటు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాదెం శ్రీరామమూర్తి, సొంగ అప్పలనాయుడు, రైతు తవిటినాయుడు, సొంగ సింహాచలంనాయుడు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యసేవలు

రేగిడి: మండలంలో ఉప్పర్నాయుడువలస, చాటాయివలస గ్రామాల్లో బుధవారం ఖండ్యాం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు ఎస్.సునీల్‌కుమార్ వైద్యశిబిరాలు నిర్వహించారు. కీళ్ల నొప్పులు, వాత నొప్పులు, రక్తపోటు, మధుమేహం, చర్మవ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఆయుర్వేద వైద్య సేవలందించారు. తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు.

గుడి పునఃనిర్మాణం

సంతకవిటి: మండలంలోని కృష్ణంవలస గ్రామంలో పాపమ్మ, చంద్రమ్మ పేరంటాలు గుడి పునఃనిర్మాణాన్ని వేదపండితులు సుధీర్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గండ్రేటి కేసరి, వైస్ సర్పంచ్ పొలిన అప్పన్న, రంగన్న, సింహాద్రి, కొయ్యాన అప్పలనాయుడు పాల్గొన్నారు.

స్కౌట్ యూనిట్ ప్రారంభం

సంతకవిటి: మండలంలోని మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కౌట్ యూనిట్ మంజూరైంది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గేడే అప్పలనాయుడు బుధవారం స్కౌట్ యూనిట్‌ను ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించి వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. హెచ్ఎం ఉరిటి రవిశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

రాజాం: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉండాలని కమిషనర్ జె.రామప్పలనాయుడు సూచించారు. పొనుగుటివలస గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను బుధవారం ఆయన పరిశీలించారు. డ్రైనేజీలు లేని ప్రాంతాల్లో వెంటనే నిర్మాణాలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఏఈ వెంకటేష్‌కు సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ పట్టణ కార్యదర్శి శాసపు వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు


తెర్లాం: రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న ఎంపీడీఓ మధుసూదనరావు

రామభద్రపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని పాతరేగ సచివాలయం పరిధిలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఆరికతోట పీహెచ్‌సీ వైద్యాధికారి అపర్ణ, వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వెంకటరమణ, పీహెచ్‌సీ ఈఓ మల్లికార్జునరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలోని కుసుమూరు సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్యుల బృందం రోగులకు వైద్య సేవలందించారు. ఎంపీడీఓ మధుసూదనరావు శిబిరాన్ని సందర్శించి అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. రోగులకు మందుల కిట్లు అందజేశారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి తలే రాజేష్


మగ్గూరులో మాట్లాడుతున్న తలే రాజేష్

వంగర: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి తలే రాజేష్ అన్నారు. మండలంలోని సంగాం, మగ్గూరు, ఓనెఅగ్రహారం, మద్దువలస, జగన్నాథవలస గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ముందుగా సంగాంలో వెలసిన పవిత్ర సంగమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ' కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు, స్థానిక నాయకులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా మారాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. టీడీపీ నేతల మాయమాటలు నమ్మొద్దని అన్నారు. ఎల్లోమీడియా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కిమిడి ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు గేదెల రామకృష్ణ, పోలిరెడ్డి రమేష్, కనగల పారినాయుడు, బొత్స ప్రవీణ్‌కుమార్, బొక్కేల వెంకట అప్పలనాయుడు, బూరాడ వెంకటరావు, ఉగిరి ముత్యాలు, పోలిరెడ్డి రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.కోటితో సంగాం ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు

- దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్


ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ సుజాత

వంగర: సంగాంలో వెలసిన సంగమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత అన్నారు. సంగమేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఆలయ చైర్మన్ బోను నాగరాజు, ఈఓ శివకేశవరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు. గర్భగుడిలో స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కోటి రూపాయలతో ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఆమె వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గేదెల రామకృష్ణ, ఉగిరి ముత్యాలు, బొడ్రోతు కృష్ణ తదితరులు ఉన్నారు.

వారపు సంత పునఃప్రారంభం


వారపుసంతను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: కరోనాతో పూర్తిగా మూతపడిన వారపు సంతలను తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందని, వారపు సంతలను వర్తకులు, వ్యాపారులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. బొబ్బిలి సంతను బుధవారం ఆయన ప్రారంభించారు. బొబ్బిలిలో ప్రతీ బుధవారం జరిగే వారపు సంతకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వర్తకులు, కొనుగోలుదారులు వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారపు సంతలో సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. బొబ్బిలిలో రైతు బజార్ ఏర్పాటుకు అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో ఉన్న స్థలాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే శంబంగి మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తెంటు పార్వతి, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, వైస్ చైర్మన్లు చెలికాని మురళీకృష్ణ, రమాదేవి, మార్కెటింగ్ శాఖ ఏడీ బి.రవికిరణ్, వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాంసుందరరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి తమ్మిరెడ్డి దామోదరరావు, జగన్నాథపురం సర్పంచ్ బొద్దల పద్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు శంబంగి వేణుగోపాలనాయుడు, ఏఎంసీ కార్యదర్శి కె.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై చంద్రబాబుది కపట ప్రేమ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలను విస్మరించిన చంద్రబాబు నేడు బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలపై కపట ప్రేమ చూపడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలలో బీసీల ఓట్లు కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు బీసీలపై అమిమైన ప్రేమ చూపిస్తున్నారని, వారి కల్లబొల్లి మాటలను బీసీలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎన్నికల ముందు జయహో బీసీ అంటారు.. ఎన్నికల తరువాత బీసీలను పక్కన పెట్టేస్తారని ఎద్దేవా చేశారు. బీసీల పట్ల చంద్రబాబుకు ఎంతమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. వారు ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు ఎలాంటి విలువ లేదని, దాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో 90 శాతం పైగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి బొబ్బిలి ఎమ్మెల్యే సీటు కేటాయించే దమ్ముందా అని ప్రతిపక్షాలను నిలదీశారు. బీసీలంటే ప్రేమ ఉన్న చంద్రబాబు బొబ్బిలిలో రాజులకెందుకు పెత్తనం అప్పగించారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఏమీ చేయకుండా.. అధికారం ఇస్తే చేస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలకు సామాజికంగా, రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని అన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు బీసీలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, మండల యూత్ అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏక్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.